# స్థానిక ప్రభుత్వాల పరిణామ క్రమం

1. స్థానిక ప్రభుత్వాల ఏర్పాటుకు కారణాలు ఏవి?

**జ:అధికార వికేంద్రీకరణ; కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పనిభారం తగ్గించడం; రాజకీయ సంస్కృతి, భాగాస్వామ్యాన్ని పెంపొందిం చడం; స్థానిక సమస్యల పరిష్కారం; గ్రామీణ అభివృద్ధి, ప్రజాసామ్య విజయం**

2. మనదేశంలో స్థానిక ప్రభుత్వాలను ప్రవేశపెట్టిన మొదటి రాజవంశం?

**జ:మౌర్యులు**

3. భారతదేశంలో స్థానిక వ్యవస్థకు పేరుగాంచింది చోళులు. వీరి కాలంలోని ప్రభుత్వాలను ఏ పేరుతో పిలిచేవారు?

**జ:నాడులు**

4. బ్రిటిషర్ల హయాంలో మొదట స్థానిక ప్రభుత్వాన్ని ఎక్కడ ఏర్పాటు చేశారు?

**జ:మద్రాస్–1688**

5. 1861 కౌన్సిళ్ల చట్టం ద్వారా వేటిని మున్సిపల్ కార్పొరేషన్లుగా గుర్తించారు?

**జ:మద్రాస్, కలకత్తా, బొంబాయి**

6. బ్రిటిషర్ల పాలన కాలంలో స్థానిక ప్రభుత్వాల అభివృద్ధికి కృషి చేసిన ప్రముఖులు?

**జ:ఎల్గిన్ మేయో, లార్డ్ రిప్పన్**

7. స్థానిక ప్రభుత్వాల మాగ్నాకార్టాగా దేనిని పేర్కొంటారు?

**జ:1882– రిప్పన్ తీర్మానం**

8. స్థానిక ప్రభుత్వాల పటిష్టత కోసం 1907లో నియమించిన రాయల్ కమిషన్‌కు అధ్యక్షుడు? **జ: హబ్ హౌస్**

9. స్థానిక ప్రభుత్వాలను మొదటిసారి రాష్ట్రజాబితాలో ఐదో అంశంగా ఏ చట్టం ద్వారా చేర్చారు?

**జ:1919 –మాంటేంగ్ చెమ్స్‌ఫర్డ్ సంస్కరణల చట్టం**

10. స్థానిక ప్రభుత్వాలకు స్వయం ప్రతిపత్తిని కల్పించిన చట్టం?

**జ:1935 భారత ప్రభుత్వ చట్టం**

11. భారత రాజ్యాంగంలో స్థానిక ప్రభుత్వాల గురించి ఎక్కడ ప్రస్తావించారు?

**జ:4వ భాగం – అధికరణం 40**

12. సమాజ అభివృద్ధి పథకాన్ని ఎవరి సలహామేరకు ప్రవేశపెట్టారు?

**జ:టి.కృష్ణమాచారి**

13. సమాజ అభివృద్ధి పథకానికి సహకారాన్ని అందించింది?

**జ:పోర్డు ఫౌండేషన్**

**(అమెరికాలోని స్వచ్ఛంద సంస్థ)**

14. సమాజ వికాసానికి 2-10-1953లో ప్రవేశ పెట్టిన పథకం?

**జ:జాతీయ విస్తరణ పథకం**

15. సమాజ అభివృద్ధి, జాతీయ విస్తరణ పథకాలు వైఫల్యం చెందితే, వాటిని సమీక్షించి సమస్యల పరిష్కారానికి 1957లో నియమించిన కమిటీ?

**జ:బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ**

16. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీని నియమించిన వారు?

**జ:ప్రణాళికా సంఘం నేతృత్వంలో**

**కేంద్ర ప్రభుత్వం**

17. ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ ఎన్ని అంచెల వ్యవస్థ ను సిఫారసు చేసింది?

**జ:మూడంచెలు (జిల్లా పరిషత్, పంచాయితీ సమితి, గ్రామ పంచాయితీ)**

18. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ ఏ రకమైన ఎన్నికలను సిఫారసు చేసింది?

**జ:గ్రామ పంచాయితీకి ప్రత్యక్ష, జిల్లాపరిషత్, పంచాయితీ సమితికి పరోక్ష ఎన్నికలు**

19. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సిఫారసు మేరకు జిల్లా పరిషత్ అధ్యక్షునిగా ఎవరు కొనసాగుతారు? **జ: జిల్లా కలెక్టర్**

20. 1958లో బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ నివేదికను ఎవరు ఆమోదించారు?

**జ:జాతీయ అభివృద్ధి మండలి**

21. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సిఫారసు మేరకు స్థానిక ప్రభుత్వాలను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం?

**జ:రాజస్థాన్ - 2 అక్టోబర్ 1959లో**

22. పంచాయితీ వ్యవస్థను ప్రవేశపెట్టిన రెండో రాష్ట్రం?

**జ:ఆంధ్రప్రదేశ్ 1-11-1959**

**(నీలం సంజీవ రెడ్డి ప్రభుత్వం)**

23. పంచాయితీ వ్యవస్థ వైఫల్యం చెందగా, అందుకు కారణాలను సమీక్షించడానికి జనతా ప్రభుత్వం 1977లో నియమించిన కమిటీ? **జ: అశోక్ మెహతా కమిటీ**

24. అశోక్ మెహతా కమిటీ నివేదికను ఎప్పుడు సమర్పించింది?

**జ:ఆగస్టు -1978**

25. అశోక్ మెహతా కమిటీ మొత్తం ఎన్ని సిఫారసులు చేసింది? **జ: 132**

26. అశోక్ మెహతా కమిటీ ఎన్ని అంచెల విధానాన్ని సిఫారసు చేసింది. అవి ఏవి?

**జ:రెండంచెలు (జిల్లా పరిషత్, మండల పరిషత్)**

27. మండల పరిషత్ ఏర్పాటుకు అశోక్ మెహతా కమిటీ సూచించిన జనాభా సంఖ్య?

**జ:15,000 నుంచి 20,000**

28. స్థానిక ప్రభుత్వాలకు పార్టీ ప్రాతిపదికన ఎన్ని నిర్వహించాలని సిఫారసు చేసిన కమిటీ? **జ: అశోక్ మెహతా**

29. స్థానిక ప్రభుత్వాలను పన్నులను విధించే అధికారం కల్పించి ఆర్థిక వనరులను సమకూర్చుకునే అవకాశం కల్పించాలి అని సిఫారసు చేసిన కమిటి ఏది?

**జ:అశోక్ మెహతా**

30. పంచాయితీల అధికారాలను అకారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయరాదని సూచించిన కమిటీ? **జ: అశోక్ మెహతా**

31. స్థానిక ప్రభుత్వాల ఎన్నికల నిర్వహణ కోసం స్వయం ప్రతిపత్తి గల ఎన్నికల కమిషనర్‌ను నియమించాలని సిఫారసు చేసింది?

**జ:ఆశోక్ మెహతా కమిటీ**

32. గ్రామ పంచాయితీని రద్దు చేసి వాటి స్థానంలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది?

**జ:అశోక్ మెహతా కమిటీ**

33. స్థానిక వ్యవస్థలో ఎస్.సి., ఎస్.టి.,లకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని సిఫారసు చేసింది?

**జ:అశోక్ మెహతా కమిటీ**

34. అశోక్ మెహతా కమిటీ సిఫారసు మేరకు రెండంచెల విధానాన్ని ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం ఏది?

**జ:కర్నాటక–1980**

35. ప్రణాళిక సంఘం గ్రామీణాభివృద్ధి, పేద రిక నిర్మూలన, పరిపాలన ఏర్పాట్లు అనే అంశాన్ని పరిశీలించడానికి 1985లో నియమించిన కమిటీ? **జ: జి.వి.కె.రావు**

36. దేశంలో పరిపాలనా వ్యవస్థ ఉద్యోగిస్వామ్యంగా మారిందని పేర్కొన్నది?

**జ:జి.వి.కె. రావు కమిటీ**

37. జిల్లాస్థాయిలో అన్నిరకాల కార్యక్రమాలకు ప్రాతిపదికగా ఉండాలని, ప్రణాళిక, అభివృద్ధి జిల్లా యూనిట్‌గా ఉండాలని సూచించింది? **జ: జి.వి.కె. రావు కమిటీ**

38. స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి వాటిని పరిరక్షించాలని సిఫారసు చేసింది?**జ:**

**ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ**

39. కొన్ని గ్రామ సముదాయాలను కలిపి న్యాయ పంచాయితీలను ఏర్పాటు చేయాలని సిఫారసు చేసిన కమిటీ?

**జ:ఎల్.ఎం. సింఘ్వీ**

40. ప్రత్యక్ష ప్రజాస్వామ్య ప్రాతిపదికన గ్రామసభలను ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది? **జ: ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ**

41. పంచాయితీలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించడానికి రాజీవ్‌గాంధీ ప్రభుత్వం 1989లో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు? **జ: 64వ సవరణ**

42. స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించిన ప్రభుత్వం?

**జ:పి.వి. నరసింహారావు**

43. 1991లో స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించడానికి ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణలు? **జ: 73, 74**

44. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆమోదించిన పంచాయితీరాజ్ చట్టం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?

**జ:24–4–1993**

45. 74వ రాజ్యాంగ సవరణ ద్వారా అమోదించిన నగరపాలక చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది? **జ: 1–6–1993**

46. పంచాయితీరాజ్ చట్టం గురించి తెలిపే అధికరణలు?

**జ:అధికరణం – $243_{(A)}$ నుంచి $243_{(o)}$ వరకు**

47. నగర పాలక చట్టం గురించి తెలిపే అధికరణలు?

**జ:నిబంధన $243_{(p)}$ నుంచి $243_{(ZG)}$ వరకు**

48. అధికరణం $243_{(A)}$నుంచి$_{(o)}$ వరకు ఏ భాగంలో చేర్చారు? **జ: IX**

49. నగరపాలక చట్టాన్ని ఏ భాగంలో చేర్చారు?

**జ:$IX_{(A)}$**

50. పంచాయితీ రాజ్ చట్టంలో చేర్చిన మొత్తం అంశాల సంఖ్య? **జ: 29**

51. నగరపాలక చట్టంలో చేర్చిన మొత్తం అంశాల సంఖ్య? **జ: 18**

52. పంచాయితీ రాజ్ చట్టాన్ని ఏ షెడ్యూల్‌లో చేర్చారు? **జ: 11వ షెడ్యూల్**

53. నగరపాలక చట్టాన్ని ఏ షెడ్యూల్‌లో చేర్చారు? **జ: 12వ షెడ్యూల్**

# 2008 గ్రూప్-2లో అడిగిన ప్రశ్నలు

1. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ నివేదిక సమర్పించిన సంవత్సరం?

1) 21 నవంబర్1952

2) 24 అక్టోబర్ 1953

3)24 నవంబర్ 1957

4)24 డిసెంబర్ 1959

జ: 3

2. స్థానిక సంస్థల పితామహుడని ఎవరిని పిలుస్తారు?

1) లార్డ్ రిప్పన్ 2) లార్డ్ కానింగ్

3) లార్డ్ మింటో 4) లార్డ్ మౌంట్ బాటన్

జ: 1

3. పంచాయితీరాజ్‌పై అశోక్ మెహతా కమిటీని నియమించినప్పుడు భారత ప్రధానమంత్రి?

1) ఇందిరాగాంధీ 2) మొరార్జీ దేశాయ్

3) చరణ్‌సింగ్ 4) వి.పి.సింగ్

జ: 2

4. పంచాయితీ రాజ్ సంస్థల పునరుజ్జీవనానికి 1986లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం నియ మించిన సంఘానికి అధ్యక్షుడు?

1) సర్కారియా 2) రాజమన్నార్

3) జి.వి.కె.రావు 4)ఎల్.ఎం సింఘ్వీ

జ: 4

5. భారతదేశంలో మొదటి మున్సిపల్ కార్పొరేషన్‌ను ఎక్కడ స్థాపించారు?

1) కలకత్తా 2) ఢిల్లీ

3) మద్రాసు 4) జైపూర్

జ: 3

6. సామాజిక అభివృద్ధి పథకం ప్రారంభమైన సంవత్సరం?

1) 1959 2) 1950

3) 1957 4) 1952

జ: 4

7. ఆహార ధాన్యాల కమిటీ అధికోత్పత్తి విచారణ సంఘం అధ్యక్షుడు?

1) బల్వంత్‌రాయ్ మెహతా

2) అశోక్ మెహతా

3) వి.టి. కృష్ణమాచారి

4) జి.వి.కె. రావు

**జ: 3**

**8. అశోక్ మెహతా కమిటీ పంచాయితీ రాజ్ వ్యవస్థకు ఎన్ని అంచెల విధానాన్ని సిఫారసు చేసింది?**

1) 3 2) 4 3) 1 4) 2

**జ: 4**

**9. 1964లో భారత దేశంలో నెలకొల్పిన మొదటి పట్టణాభివృద్ధి సంస్థ?**

1) ఢిల్లీ 2) బాంబే

3) మద్రాసు 4) హైదరాబాద్

**జ: 1**

SAKSHI